విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

ఆదివారం 11 ఆగస్టు 2024   8 పేజీలు

ప్రజల పక్షాన సీపీఐ నిరంతర పోరాటం

- సీపీఐ 100వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం
- ఎర్రజెండా చేతబూని సమస్యలపై గళమెత్తుదాం
- సీపీఐ జిల్లా సర్వసభ్య సమావేశంలో వక్తలు పిలుపు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : ప్రజల పక్షన నిరంతరం పోరాటం చేసేందుకు సీపీఐ ఎర్రజెండా చేతబూని ప్రజాక్షేత్రంలో ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. బాపట్ల అంబేద్కర్ భవన్‌లో శనివారం సీపీఐ బాపట్ల జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జంగాల అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు. తొలిత మహమ్మద్ ముస్తాఫా సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు. సీపీఐ తరుపున అనేక పోరాటాలు చేసి మృతి చెందిన విప్లవ వీరులకు మౌనంగా పాటించి సంతాపం తెలిపారు. జాతీయ ఏఐటీయూసీ నాయకులు, జాతీయ రైతు సంఘం నాయ కులు ఉత్తరప్రదేశ్‌కు మిగతా 2 లో ...

నిష్కలంక రాజకీయ వేత్తగా 'జాగర్లమూడి'

మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు

విశాలాంధ్ర-పర్చూరు: దేశ రాజకీయాలలో నిష్కలంక రాజకీయ వేత్తగా జగర్లమూడి కుప్పుస్వామి చౌదరి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషన్ అవార్డు గ్రహీత ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రశంసించారు. కారంచేడులో శనివారం గ్రామవాసి జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి విగ్రహావిష్కరణ జరిగింది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ మహాదాత, గొప్ప విద్యాపోషకుడు, కవి పండిత పోషకుడు, సంఘ సేవకుడు, ధార్మికవేత్తగా విద్యాదాతగా జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి చరిత్ర సువర్ణాక్షర లిఖితమని మిగతా 2 లో ...

దుర్భరంగా గిరిజనుల జీవనం

- అంతరించి పోతున్న చెంచు సంతతి
- కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం
- ఆదరించని ఐటీడీఏ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని ప్రకాశం, నంద్యాల, పల్నాడు జిల్లాల్లోని 130 చెంచుగూడేల్లో 27 వేల మంది చెంచు గిరిజనులు నివసిస్తున్నారు. చెంచు గిరిజ నులను ఉద్ధరిస్తామంటూ ప్రభుత్వాలు చెప్పే మాటలు, చేసే ప్రకటనలు ఎందుకు ఉపయోగపడటం లేదు. సమస్యలతో సహజీవనం చేస్తున్న గిరిజన గూడేలే అందుకు ప్రత్యక్ష నిదర్శనాలుగా మారుతున్నాయి. ఆదుకునే వారికోసం ఎదురు చూస్తూ వారి కళ్లు కాయలు కాస్తున్నాయి.

జీవన స్థితిగతులు :

చెంచులు బయన్న, పోతురాజు, మల్లన్న దేవుళ్ళను కొలుస్తారు. అహోబిళం, మహానంది, శ్రీశైలం, పాలంకవీరన్న, చెన్నకేశవ స్వామి దేవ స్థానాలను సందర్శిస్తుంటారు. అటవీ ఫలసాయంపై

ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. వ్యాధులు వస్తే ఆకు పసురు, మూలికా వైద్యమే దిక్కు. కాన్పు అయిన తర్వాత బాలింతరాలికి ఆకులు, మిరియాలు, వెల్లుల్లిపాయలు నూరి మింగిస్తారు.

అంబులే మరణాయుధాలుగా :

చెంచుగిరిజనులు అంబులు, గొడ్డళ్ళు, బరిసెలను మారణాయుధాలుగా ఉపయోగిస్తారు. సొంతగా కొలిమి ఏర్పాటు చేసుకొని మారణాయుధాలు తయారు చేసుకుంటారు. అడవిలో దొరికే కాయలు, దుంపలు, జానకాయలు, నెకరి, నెమ్మికాయలను తింటారు. మిగిలినవి గూడేలకు దగ్గరలోని గ్రామాలకు తెచ్చి అమ్ముకుంటారు.

అందరికీ ఆదర్శంగా :

నల్లమలలో భూమిని చదును చేసి వ్యవసాయయోగ్యంగా మార్చి భూమి నుంచి బువ్వ పుడుతుందని కనిపెట్టిన వ్యవసాయ శాస్త్రవేతలు వీరు. చెట్టు, పుట్టలతో స్నేహం చేసి ఏ రోగానికి ఏ మొక్క, చెట్టును ఉపయోగించాలో కనిపెట్టి ఈ సమాజానికి వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చిన ఆయుర్వేద డాక్టర్లు. అటవీ సంపదను సేకరించి నిస్వార్థంగా సమాజానికి ఉపయోగపడేలా అందించే సేవాతత్వరులు.

అటవీ ఉత్పత్తులు సేకరించినా :

చెంచుగిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను అతి చౌకగా కొన్నవారు కోటీశ్వరులు కాగా, చెంచులు కడుబీద వారయ్యారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మించి విద్యుత్ ఉత్పత్తి చేస్తూ వారి గూడేలు మాత్రం చిమ్మ చీకట్లోనే మగ్గుతున్నాయి. అడవిలో నీరు దొరకక వాగులో, వంకలలో నీరు తాగడం వల్ల టిబి, డయోరియా, అయోడిన్, విటమిన్ ఎ లోపాలు, మాతా శిశు మరణాలు, పౌష్టికాహారం లోపంతో చెంచులు మృతి చెందుతున్నారు.

నిష్కలంక రాజకీయ వేత్తగా 'జాగర్లమూడి'

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. పార్లమెంట్ సభ్యురాలు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ కారంచేడు గ్రామంలో 1892 ఆగష్టు 15న చౌదరి జన్మించారని, మద్రాసు రాష్ట్రంలో శాసనసభ్యులుగా ఉన్నారని, రైతాంగ సమస్యలపై అవగాహన పెంచుకున్నారని, ఆంగ్లభాష అవశ్యకతను గుర్తించి అందరికి విద్యను చేరువ చేయటానికి కృషిచేశారని తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ తెలుగు సంస్కృతిని పరిరక్షించుటకు, విద్యా సంస్థలు నెలకొల్పుటకు, కవి పండితులను ప్రోత్సహించుటకు చౌదరి విశేష కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, నిర్వాహకులు మురళీమోహనరావు, చౌదరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు ఉన్నారు.

శారీరక దారుఢ్యాన్ని పెంచేందుకు క్రీడలు దోహదం

విశాలాంధ్ర-మార్కాపురం : దైనందిన జీవితంలో విధి నిర్వహణలో ఒత్తిళ్ల నుంచి ఉపశమనం పొందేందుకు అలాగే శారీరక దారుఢ్యాన్ని పెంచుకునేందుకు ఆటలు ఎంతో ఉపయోగకరమని ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎం బాలాజీ అన్నారు. పట్టణ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం స్థానిక ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి బాలాజీ రిబ్బన్ కట్‌చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం షంషేర్‌అలీబేగ్, కళాశాల డైరెక్టర్ ఎం మహ్మద్ మసూద్ అలీబేగ్‌లు సరదాగా బ్యాట్ పట్టి కొద్దిసేపు ఆడారు. ఈ కార్యక్రమంలో పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూపని కాశయ్య, ఉపాధ్యక్షులు వి రవీంద్రనాథ్, సెక్రటరీ వై అనీల్‌కుమార్‌తో పాటు బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు మాజీ సర్పంచ్ కామ్రేడ్ మాదాసు కృష్ణమూర్తి 16వ వర్ధంతి సందర్భంగా శనివారం కావు కళ్యాణ మండలంలో కాకాని శంకరకంటి వైద్యశాల సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా శంకర వైద్యశాల డాక్టర్లు నీత, మేఘనలు 200మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 140మందికి ఆపరేషన్ లు అవసరమని నిర్ధారించారు వారికి ఈ నెల 13,15,తేదిల్లో కాకానిలోని శంకర ఆస్పత్రిలో ఆస్పత్రి వాహనంలో తీసుకువెళ్లి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు అనంతరం మాజీసర్పంచ్ మాదాసు కృష్ణమూర్తి ఇంటివద్ద గ్రామంలో ఉన్న స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు మాదాసు 18 సంవత్సరాలపాటు సర్పంచ్ గా గ్రామాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు పేదలపక్షాన వారిసమస్యలపై నిరంతరం పోరాడారని గ్రామానికి ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలని తనతుది శ్వాస వరకు పోరాడారని ఈసందర్భంగా పలువురు వక్తలు గుర్తుచేసారు తొలుత గ్రామంలో ఉన్న మాదాసు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో మాదాసు నాగేశ్వరరావు, మాదాసు రాంబాబు, అమరా వెంకట సుబ్బారావు, మాదాసు మధు, రాంబాబు, భూపతి నాగేశ్వరావు, పెంట్యాల శ్రీనివాసరావు, లక్కంశెట్టి శ్రీరాములు, మాదాసు కృష్ణమూర్తి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన సీపీఐ నిరంతర పోరాటం

మొదటి పేజీ తరువాయి

చెందిన అతుల్‌కుమార్‌అంజాన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీపీఐ పార్టీ ఇంచార్జీ డీఎస్ రామచంద్రరావు, రేపల్లె నియోజకవర్గ సీపీఐ నాయకులు, కూచనపూడి సీపీఐ మాజీ ఎంపీటీసీ పులిగడ్డ కోటేశ్వరరావు, సంతమాగులూరు మండలం కుందూరు గ్రామ సీపీఐ శాఖా కార్యదర్శి షేక్ రహంతుల్లా మృతికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సింగరకొండ జిల్లాలో ఉన్న చేనేత మత్స్యకార రంగాన్ని అభివృద్ధి చేయటంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలోనైనా చేనేత మత్స్యకార రంగాలకు పెద్దపీట వేయాలని తెలిపారు. సాగర్, కృష్ణా జలాలు జిల్లాలోని చివరి భూములకు సక్రమంగా పంపిణీ జరిగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. జిల్లాలోని గ్రానైట్ రంగ కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని సరైన భీమా భద్రత వర్తింపచేయాలని కోరారు. జిల్లాలోనే ఉన్నా అగ్రహారం ఇనాం భూములు సాగు చేసుకుంటున్న రైతులకు భూమిపైన ఎవరు ఉంటే వారికే పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. రైతులకు విత్తనాలు, పురుగు మందులు రాయితీపై ఇవ్వాలన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని విస్మరిస్తే ప్రత్యక్ష పోరాటం తప్పదని హెచ్చరించారు. జిల్లా మహిళలు, చిన్నారులు, వృద్ధులపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని పోలీస్ నిఘా వ్యవస్థ పటిష్ఠంగా పనిచేయాలని సూచించారు. దళితులపై దాడులు జరగకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వటమే కాకుండా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసి సిబ్బంది పనితీరును పరిశీలించాలన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. పేపర్లకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజల ముంగిటకు వెళ్లి వారి అభివృద్ధికి సాయం చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలను బలోపేతం చేసి ప్రజా పోరాటాలే లక్ష్యంగా పనిచేయాలని సీపీఐ నాయకులకు తెలిపారు. ఎర్రజెండాకు చావు లేదని ప్రజలకు హక్కులు కావాలన్నా, రాజ్యాంగం నిలబడాలన్నా, దేశం అభివృద్ధి చెందాలన్నా పేద ప్రజలు ఉన్నంత కాలం, పెట్టుబడి వర్గాల దోపిడి కొనసాగినంతకాలం ఎర్రజెండా ఎగురుతూ పేదల పక్షాన నిలబడుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జేబీ శ్రీధర్, బత్తుల శామ్యూల్, తుమ్మల పుర్ణచంద్రశేఖర్, మల్లెల ఏసేబు, ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, సైకం రాజశేఖర్, కేవీఎల్‌డి ప్రసాద్, నంబూరి సత్యం, కాలేషాగారి ఖాదర్‌బాషా, మేడా వెంకటరావు, మేకల రమణయ్య, వల్లెపు నరసింహం, జె.రత్నకుమారి, సన్నమూరి శ్రీనివాసరావు, అద్దంకి నాగేశ్వరరావు, మామిడ బత్తుల అశోక్, కోటి దాసు, గెల్లా నాగరాజు, చీదర్ల కొండయ్య, గర్నెపూడి రాములు, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, గెల్లా ఆరోను, అంజి తదితరులున్నారు.

పోలీసుల అదుపులో గుప్త నిధుల దొంగల ముఠా

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పట్టణంలోని తర్లపాడు రోడ్‌లో ఉన్న ఒక పాడుపడ్డ మిల్లులో గుప్తనిధుల కోసం 40 అడుగుల గుంతలు తవ్వి నిధుల కోసం వెతుకుతున్న ఒక ముఠాను మార్కాపురం పట్టణ రూరల్ పోలీసులు తమకు అందిన సమాచారం మేరకు శనివారం అదుపులో తీసుకున్నారు. ఈ ముఠాకు సంబంధించిన సుమారు పదిమంది వ్యక్తులు మిల్లులో పనిచేసే వర్కర్లుగా చేరారు. మిల్లులో గుప్త నిధులు ఉన్నాయని ఒక స్వామీజీ చెప్పడంతో రాత్రి పూట తవ్వకాలు ప్రారంభించారు. సుమారు 40 అడుగుల లోతు గుంత తవ్వి సొరంగ మార్గాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయం శనివారం ఓనర్కు తెలియడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు పదిమంది సభ్యులు ఉన్న ముఠాను అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. సంఘటనా స్థలంలో కొన్ని రకాల ముగ్గులు, నిమ్మకాయలు, కొబ్బరి చిప్పలు ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. వీరు ఏ ప్రాంతానికి చెందినవారు, వీరి వెనుక ఎవరున్నారు, నిజంగా మిల్లులో గుప్త నిధులు ఉన్నాయా లేవా అనే అంశాన్ని పోలీసులు విచారిస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సింది.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ శాఖ ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు : సమాజంలో మానవాళికి సేవ చేయటం కంటే మించిన మరో సేవ లేదని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎం.రామచంద్రారెడ్డి అన్నారు. మానవాళికి మహోపకారం చేయాలనే తలంపుతో ప్రారంభించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఒంగోలు శాఖను (106వ శాఖ) శనివారం ఆయన ఒంగోలు నందు ప్రారంభించారు. ఒంగోలు శాఖ నూతన కమిటీని మరియు ఫ్రీజర్ బాక్స్‌లను, శాంతిరథ సేవలను ఆయన ప్రారంభించారు. నూతనంగా ఏర్పడిన ఒంగోలు మానవత కమిటీకి చైర్మన్ గా శ్రీ తమటం రామిరెడ్డి వైస్ చైర్మన్‌గా ఓగిరాల రాధాకృష్ణమూర్తి కన్వీనర్‌గా మారెళ్ళ సుబ్బారావు అధ్యక్షులుగా కె. వెంకటరెడ్డి ఉపాధ్యక్షులుగా పోతకమూరి శరభ లింగాచారి, ప్రధాన కార్యదర్శిగా కొప్పోలు సురేష్, కార్యదర్శిగా డి.చంద్రశేఖర్, ఉప కార్యదర్శిగా మంగళగిరి నరసింహారావు, కోశాధికారిగా మద్దాల భోజిరెడ్డి మరియు డైరెక్టర్స్‌గా పి.శ్రీనివాసరెడ్డి, మోత్కుపల్లి వెంకటేశ్వర్లు (చౌదరి) మహిళా కార్యదర్శిగా శ్రీమతి పి రాజసులోచన ఎన్నిక కాబడినారు. అనంతరం శాంతిరథానికి రెండు లక్షల రూపాయలు,సంస్థకు మరో ఒక లక్ష రూపాయలు ఇచ్చిన దాత శ్రీమతి శిఖాకొల్లి కనకదుర్గా దేవి, ఫ్రీజర్ బాక్స్ లకు 70,000 చొప్పున ఇచ్చిన దాతలు జూలూరి నాగలక్ష్మి, మద్దాల భోజ రెడ్డి దంపతులను, మద్దాల కృష్ణారెడ్డి తమటం రమ్య, మహేశ్వర్ రెడ్డి లను, విశ్వబ్రాహ్మణ కుల సంఘ అభివృద్ధికి పాటుపడిన మాజీ ఎమ్మెల్సీ గానాల రామ్మూర్తి విగ్రహ కమిటీ సభ్యులు లక్ష రూపాయలు విలువచేసే ఫ్రీజర్ బాక్సును ఇచ్చిన దాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లిరటాల గోపి జిల్లా చైర్మన్ కె.ఎల్లమంద రెడ్డి , కనిగిరి శాఖ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసరావు, పొదిలి శాఖ చైర్మన్ ముప్పల పార్థసారథి, పామూరుశాఖ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, చైర్మన్ రామిరెడ్డి, సింగరాయకొండ శాఖ అధ్యక్షులు నారాయణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఒంగోలు : మాజీ మంత్రి శిద్దా రాఘవరావు జన్మదినోత్సవం సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు చొప్పున వైద్య ఖర్చులకు 25 వేల రూపాయలు అందజేశారు. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి తరపున శిద్దా రాఘవరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ సేవ కార్యక్రమంలో చిక్కాల కిరణ్ కుమార్ కంది మురళి మల్లవరపు శ్రీనివాసరావు. కొమ్మి శ్రీనివాసరావు. అవిశా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో దద్దాల నారాయణ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని దాసరపల్లి పంచాయతీ నందు మోరబోయిన వారి వివాహ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని పెళ్లి కుమార్తెను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి,వెలిగండ్ల,సిఎస్పురం, జడ్పీటీసీలు మడతల కస్తూరి రెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, మేకల శ్రీనివాసులు,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,చింతం శ్రీను, ఉపాధ్యాయులు దద్దాల శ్రీనివాసులు,గొబ్బిళ్ళ శ్రీను, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం ఏడుకొండలు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి,బోరాజు రమణయ్య మరియు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పెళ్లి కుమార్తెను ఆశీర్వదించడం జరిగింది.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ దర్శి రాము కుమార్తె వివాహ మహోత్సవం వేడుకలు పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. కనిగిరి మాజీ శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డి లు వివాహ మహోత్సవం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆశాజనకంగా సజ్జ పంట

విశాలాంధ్ర-ముండ్లమూరు : అనుకోని వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కూడా వ్యవసాయ రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన సజ్జ పంట ఆశ జనకంగా ఉంది. మండలంలోని పులిపాడు, కెల్లంపల్లి, ఉల్లగల్లు, పసుపుగల్లు. పూరిమెట్ల, బసవాపురం. ఉమామహేశ్వరపురం, నాయుడుపాలెం. భీమవరం ,ముండ్లమూరు, సింగనపాలెం, మారెళ్ళ, నాయుడుపాలెం, జమ్ములమడక, తమ్మలూరు గ్రామాల్లో వందల ఎకరాల్లో సజ్జ పంట సాగు చేశారు. ఈ సంవత్సరం సాగు చేసిన సజ్జ పంట రైతులకు మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. దీంతో రైతుల ఆశలు కొంతమేర చిగురించే అవకాశం ఉంది.

గృహప్రవేశంలో దద్దాల నారాయణ

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తిరగలదిన్నె సర్పంచ్ పిన్నిక రమణమ్మ రత్తయ్య నూతన గృహప్రవేశం శనివారం జరిగింది. కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారా యణ యాదవ్ నూతన గృహప్ర వేశంలో పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలం జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా,మండల బూతు కమిటీ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చేనికల శ్రీనివాసరావు, కనిగిరి జడ్పీటీసీ కస్తూరిరెడ్డి, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,నాగిరెడ్డి పల్లి సర్పంచ్ సైకం ఏడుకొండలు,రేగలగడ్డ నాగరాజు, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

మంత్రి 'ఆనం'ను కలిసిన బైరెడ్డి, దారపనేని

విశాలాంధ్ర-పామూరు : ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని శనివారం ఉదయం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పట్టు వస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు. బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆనం మంత్రివర్యులుగా రాష్ట్రానికి విశిష్ట సేవ లందించారని, రాష్ట్ర విభజన తర్వాత దేవాదాయ శాఖ మంత్రివర్యులుగా బా ధ్యతలు చేపట్టారని దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి కొనియాడారు.

అన్నా క్యాంటీన్ల నిర్వహణకు రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలులో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్ల నిర్వహణకు దాతలు రూ.లక్ష ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుకు అందజేశారు. ఎన్నారై టీడీపీ యుఎస్ఏ మనోజ్ మన్నే రూ.50వేలు, బిజెపి నాయకులు రాయపాటి అజయ్ రూ. 25వేలు, టిడిపి ఒంగోలు నగర లీగల్ సెల్ అధ్యక్షులు రాయపాటి రవీంద్ర నాథ్ రూ. 25వేలు అందజేశారు. దాతల సహకారం మరువలేదని అన్నారు.

ప్రియుడి మోజులో భర్త హత్య

◆ఆత్మహత్యగా చిత్రీకరించిన వైనం
◆స్వల్పవ్యవధిలోనే నిందితులు అరెస్టు
◆మీడియా సమావేశంలో వెల్లడించిన ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రియుడు మోజులో పడి భర్తను హత్య చేయించడమే కాకుండా ఆత్మహత్యగా చిత్రీకరించిన కిలాడి మహిళ కేసును పోలీసులు ఛేదించారు. పొదిలిలో చోటు చేసుకున్న ఈ ఘటన పై జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శని వారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ ఘటనలో కేంద్ర ప్రభుత్వ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయంలో ఇన్ స్పెక్టర్‌గా పని చేస్తున్న చల్లా వెంకట నరేంద్రబాబు (40) హత్య గావించ బడినట్లు ఎస్పీ వివరించారు. గతంలో ముద్దాయిలైన మృతుని భార్య చల్ల లక్ష్మీ ప్రియ, ప్రియుడు కొండ శశికుమార్, షేక్ నహిత్, షేక్ ఫజ్లు, సయ్యద్ సిద్దిక్, షేక్ ముబారక్‌లను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. వివరాలు ప్రకారం పొదిలిలోని పి ఎన్ఆర్ కాలనీ 3వ లైన్ లో నివాసముంటున్న చల్లా వెంకట నరేంద్ర బాబు కుటుంబం ఎదురింట్లో ఏడాది క్రితం కొండ శశి కుమార్ అద్దెకు దిగారు. ఈ క్రమంలో 8 నెలల క్రితం మృతుని కుమారుడు ఆటాడుకుంటూ ప్రమాదవశాత్తు డ్రైనేజ్ కాల్వలో పడిపోయారు. పరిస్థితి గమనించిన కొండ శశికుమార్ వెంటనే స్పందించి డ్రైనేజీ కాలువలో పడిన మృతుని కుమారుడుని బయటకు తీసి రక్షించారు. ఈ ఘటనతో చల్లా వెంకట నరేంద్రబాబు భార్య లక్ష్మీప్రియకు, శశికుమార్‌కు పరిచయం ఏర్పడింది. ఫోన్ కాల్ ల ద్వారా వారి పరిచయం ముదిరి అక్రమ సంబంధానికి దారి తీసింది. భార్యలో వచ్చిన మార్పును గమనించిన నరేంద్ర కుమార్ భార్యను మందలించి, ఫోనును అందుబాటులో లేకుండా చేశారు. దీంతో ఏడబాటు భరించలేని శశి కుమార్ లక్ష్మీ ప్రియకు ఫోన్ కొనిచ్చారు. తమ అక్రమ సంబంధాన్ని యధావిధిగా కొనసాగించారు. దీంతో భార్యను నరేంద్ర కుమార్ గట్టిగా మందలించారు. ఎలాగైనా తమ మధ్య ఉన్న భర్త నరేంద్ర కుమార్‌ను అడ్డు తొలగించుకోవాలని లక్ష్మీ ప్రియ, శశి కుమార్లు నిర్ణయించుకున్నారు. లక్ష్మీ ప్రియ ఇంటిలోని బంగారు నగలను శశి కుమార్ కు ఇచ్చి, వాటిని తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో మనుషులను ఏర్పాటు చేసి వారి ద్వారా నరేంద్ర కుమార్‌ని హత్య చేయాలని పథకం రచించారు. అందులో భాగంగా ఈనెల రెండవ తేదీన శశికుమార్ నెల్లూరు వెళ్లి నలుగురు వ్యక్తులను రూ. 2 లక్షలకు కిరాయి మాట్లాడి, అదే రోజు రాత్రి పొదిలికి తీసుకొని వచ్చి నరేంద్ర కుమార్ నిద్ర పోయిన తర్వాత గొంతుకు తాడు బిగించి గట్టిగా లాగి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసి దానిని ఆత్మహత్యగా చూపించాలని వారందరూ కలిసి మృతుడిని వంట గదిలో తాడుతో వేలాడదీశారని ఎస్పీ పేర్కొన్నారు. నరేంద్ర కుమార్ తండ్రి చల్ల వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి అది తక్కువ సమయంలోనే కేసును చేదించారు. నిందితులను ఈనెల తొమ్మిదవ తేదీన ఆటూరి వారి పాలెం గ్రామ శివారులో, లక్ష్మీ ప్రియను పొదిలి పట్టణంలోని ఆమె నివాసంలో అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు.

కేసును అతి తక్కువ సమయంలోనే చేదించిన పొదిలి సీఐ మల్లికార్జున్ రావు, ఎస్సై జి కోటయ్య, తర్లపాడు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, పొదిలి కానిస్టేబుల్ కోటేశ్వరరావు, గౌతమ్ కుమార్,రమేష్ బాబు, వీర రాజులను జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలతో ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా యూటీఎఫ్ సర్వోత్సవ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : యుటిఎఫ్ సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యూటిఎఫ్ సర్వోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రమైన కొనకనమిట్ల ఎంపీడీవో కార్యాలయం దగ్గర యూటిఎఫ్ జెండాను, శిలాఫలకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కామ్రేడ్ రిటైరు ఉపాధ్యాయులు ఏ బాధూర్ల హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పిల్లి రమణారెడ్డి మాట్లాడుతూ ఈ సంఘం చేసిన పోరాటాలు ఉద్యమాలతోనే హక్కులను సాధించుకున్నామని, అప్రెంటిస్ విధానం రద్దు, కౌన్సిలింగ్ విధానాన్ని సాధించుకున్నామన్నారు. మండల విద్యాశాఖ అధికారి 2 బి నరసింహారావు మాట్లాడుతూ సంఘం పోరాటాల ద్వారానే గ్రూప్ ఇన్ స్కేల్, ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీం, పిఆర్సి, డిఏలు సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా సహాధ్యక్షుడు ఎస్.కె అబ్దుల్ హై మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వర్క్ అడ్మినిస్ట్రేట్ జీవో నెంబర్ 53 ప్రకారం పనిచేయాలని, జీవో నెంబర్ 117 128ఉపాధ్యాయులకు పని భారం ఎక్కువై నాణ్యమైన విద్య బోధన చేయలేకపోతున్నా అని, ఆ జీవోలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు భూదాల బుజ్జిబాబు, జన విజ్ఞాన వేదిక నాయకులు సుబ్రమణ్య చారి, కొనకనమిట్ల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎన్మెల కామేశ్వరరావు, పి శ్రీనివాసరావు, బి కృపారావు, కే తిరుపతిరెడ్డి ఆంజనేయ చౌదరి మల్లికార్జునరావు కె వెంకటేశ్వర్లరావు, కే సుబ్బారావు, కాసిం, చెంచు రామారావు, చిన్నపరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,వెంకటేష్, మాల్యాద్రి ,టి వెంకట ,చెన్నయ్య పి వలి రాజు ,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 2కె రన్

విశాలాంధ్ర-ఒంగోలు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు పట్టణం నందు 2కె వాక్ రన్ నిర్వహించారు,హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణం నందు గాంధీ పార్క్ వద్ద నుంచి ప్రారంభించిన ఈ ర్యాలిని అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు,సుదనగుంట బుజ్జి ప్రారంభించారు. అనంతరం ఈ 2కే రన్ లాయర్ పేట, మంగమూరు రోడ్ జంక్షన్,వీఐపీ రోడ్ మీదుగా సాగింది,ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేందుకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటువంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు, తల్లిదండ్రులు విద్యార్థుల్లో దేశభక్తి భావాలను పెంపొందించేదిగా ముందుకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ జగదీష్ తోపాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మన్నెంవారిపల్లెలో వైభవంగా వనభోజన మహోత్సవం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మండలంలోని మన్నెంవారిపల్లె గ్రామంలో వనభోజనం మహోత్సవాలు గ్రామస్తులు వైభవంగా నిర్వ హించారు. రామాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత వనభోజనం కార్యక్ర మానికి బయలుదేరారు. గ్రామంలోని మహిళలు ప్రతి ఒక్కరూ గంప నెత్తిన పెట్టుకొని రాములవారి స్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపుగా గ్రామ శివారు లోని పొలాల వద్దకు బయల్దేరి వెళ్లారు. అక్కడే నైవేద్యాలు వండి స్వామికి సమర్పించి గ్రామస్తు లందరు కలసి మెలసి సహపంక్తి భోజనాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

ఉరి వేసుకున్న వ్యక్తి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని ఇనిమర్ల గ్రామ శివారు ప్రాంతమైన కొండ సమీపంలో ఉరి వేసుకున్న ఒక వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమయింది. కొండవైపుగా వెళ్తున్న పశువుల కాపరులకు దుర్వాసన రావడంతో కుళ్లిపోయిన శవాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి నెల్లూరు జిల్లా, లింగసముద్రం మండలం, వి ఆర్ కోట గ్రామానికి చెందిన ముచ్చు మాల కొండయ్య (65)గా గుర్తించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదు బాబు తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలో దర్శి జ్యువెలర్స్ అధినేత కనిగిరి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దర్శి రాము కుమార్తె వివాహం పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణమండపంలో శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంక టేశ్వర్లు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివా సులు, మండల తెలుగు రైతుల అధ్యక్షులు మస్సం రమణ య్య, రాష్ట్ర టీడీపీ వివిధ ప్రతిభావంతుల కార్యదర్శి అదుసు మల్లి ప్రభాకర్ చౌదరి, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు,పాలపర్తి రమణయ్య, నరసింగ సాంబయ్య, కొండిశెట్టి వెంకటర మణయ్య తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా కదిరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి బాబురావు విద్యాసంస్థల వ్యవస్థాపకులు కనిగిరి మాజీ శాసన సభ్యులు కదిరి బాబురావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలల సిబ్బంది, అభిమానులు కేక్ కట్ చేసి కదిరి బాబురావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు, సుఖసంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కదిరి అభిమానులు, అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను పరిశీలించిన బీజేపీ నేతలు

విశాలాంధ్ర-రాచర్ల : మండల కేంద్రములో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు అందుతున్న వైద్య, విద్య, ఆహార ఉత్పత్తుల కల్పన వారికి ప్రభుత్వం అంది స్తున్న వసతులు అక్కడ ఉన్న హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకోవడం జరిగింది. పిల్లలకు ఏమైనా వసతులు అవసరం ఉంటే తెలియ చేయాలని అడుగగా సంపూర్ణంగా అందుతున్నాయని విద్యార్థులు తెలియ చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు పాల్గొనడం జరిగింది. గిద్దలూరు పట్టణ అధ్యక్షులు పిల్లలకు పలు సూచనలు చేయడం జరిగింది. వారు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు, సమాజ అభివృద్ధికి, వారి కుటుంబ ఆర్థిక తోడ్పాటుకు ప్రతి ఒక్క విద్యార్థిని పోటీ తత్వంతో చదవాలని సూచించడం జరిగింది. జిల్లా యస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, గిద్దలూరు పట్టణ ఉపాధ్యక్షులు ఏం వి రమణ పాల్గొనడం జరిగింది.

బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

సీపీఎం రాష్ట్ర నాయకులు వై.సిద్దయ్య

విశాలాంధ్ర-ఒంగోలు: బుద్ధదేవ్ భట్టాచార్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై సిద్దయ్య పిలుపునిచ్చారు. సీపీఎం పూర్వ పొలిట్ బ్యూరో సభ్యులు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య నివాళి కార్యక్రమం శనివారం సుందరయ్య భవనంలో జరిగింది ఈ కార్యక్రమంలో వై సిద్దయ్య మాట్లాడుతూ. బుద్ధదేవ్ భట్టాచార్య ముఖ్యమంత్రి పదవిలో ఉంటూ చాలా నిరాడంబర గా జీవించారన్నారు. ప్రజలందరినీ కలుపుకుపోయే లక్షణం కలిగిన వ్యక్తి బుద్ధదేవ్ భటాచార్య అన్నారు. పార్టీ కార్యకర్తలు బుద్ధదేవుబటాచార్య నిరాడంబర జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య మరణం పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి పార్టీ ఉద్యమానికి తీరని లోటు అన్నారు. బెంగాల్ రాష్ట్రంలో తిరిగి ఉద్యమం నిర్మాణం జరిగే సమయంలో ఆయన మరణం తీరని లోటు అన్నారు 11 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి అక్కడ ప్రజలకు అనేక సేవలు చేశారన్నారు. వ్యక్తులు కాదు పార్టీ నే ముఖ్యమంటు నిరూపించారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం పనిచేయాలని కోరారు. ముందుగా బుద్ధదేవ్ బటాచార్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై సిద్దయ్య పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారు చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించారు కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, సీనియర్ నాయకులు పెంట్యాల హనుమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు జీ రమేష్, కే రమాదేవి, జి శ్రీనివాసులు, బి రఘురాం, వి బాలకోటయ్య, టి తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల కార్పొరేషన్ చైర్మన్'గా అవకాశం ఇవ్వండి: మస్తానయ్య

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అనుచరునిగా కొనసాగుతూ 25 సంవత్సరముల నుండి పార్టీకి సేవ చేస్తూ ఉన్నానని, అత్యంత వెనుకబడిన ప్రకాశం జిల్లాలో అధికంగా ఉన్న దూదేకుల నూర్ భాషా కుల స్తులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్'గా అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేష్‌ను కలిసి అడిగినట్లు రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఆర్గనైజింగ్ సెక్రటరీ దూదేకుల మస్తానయ్య తెలిపారు. శుక్రవారం రాత్రి మంత్రి నివాసము వద్ద కలిసిన దూదేకుల మస్తానయ్య తెలుపుతూ కార్యకర్త స్థాయి నుంచి పార్టీలో కొనసాగుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, అధికారంలో లేనప్పుడు మరియు అధికారంలో ఉన్నప్పుడు కూడా నిబద్ధతగా ఒకే లాగా కందుల నారాయణరెడ్డి అడుగుజాడలలోనే పనిచేస్తున్నానని మంత్రి లోకేష్‌తో చెప్పానని తెలిపారు. పశ్చిమ ప్రాంతంగా పిలవబడే మార్కాపురం డివిజన్ ప్రాంతంలో మరియు ప్రకాశం జిల్లాలో దూదేకుల నూర్ భాషా కులస్తులు అధికంగా ఉన్నారని అందుకు తగిన గౌరవంగా దూదే కుల రాష్ట్ర దూదే కుల కార్పొరేషన్ చైర్మన్'గా తనకు అవకాశం క ల్పించాలని తెలి పి నట్లు దానికి మంత్రి లోకేష్ పార్టీలో కష్టపడ్డ వారికి పార్టీ ఎప్పుడు తగిన గౌరవం కల్పిస్తూ అండ దండగానే ఉంటుందని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఈత సరదాకు ఇద్దరు విద్యార్థులు మృత్యువాత

విశాలాంధ్ర-పామూరు : సరదా కోసం ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృత్యువాతపడిన సంఘటన మండల కేంద్రమైన పామూరు పట్టణంలో శనివారం జరిగింది. పట్టణంలోని శివారు ప్రాంతమైన డివి పాలెం సమీపంలో అక్రమార్కులు తరలించిన మట్టి గుంతలు ఇటీవల కురిసిన వర్షాలకు నిండాయి. విద్యార్థులుకు రెండు రోజులు పాఠశాలలకు సెలవులు రావడంతో స్నేహితులతో కలిసి సరదాగా ఈత సరదా తీర్చు కునేందుకు గోతులలో దిగారు. లోతు ఎక్కువగా ఉండటం ఈత రాకపోవడంతో విద్యార్థులు మృతి చెందారు. సమీప ప్రాంతాల్లో వారు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన విద్యార్థులను ఈతగాళ్ళ సహాయంతో బయటకు తీశారు. పామూరు పట్టణానికి చెందిన పసుపులేటి వెంకటేశ్వర్లు సుజాత దంపతుల కుమారుడు గౌతమ్, పసుపులేటి నారాయణ విజయ దంపతుల కుమారుడు చరణ్‌లు మృతి చెందడంతో రెండు కుటుంబాలలో విషాదఛా యలు నెలకొన్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృత దేహాలను పోస్టుమార్టం కొరకు కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ ఐ సైదుబాబు తెలిపారు. కనిగిరి డిఎస్పి రామరాజు సిఐ రామనా యక్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

సుబ్బారెడ్డిని పరామర్శించిన తులసిరెడ్డి

విశాలాంధ్ర-మద్దిపాడు : జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి సుబ్బారెడ్డి తల్లి దేవరపల్లి అన్నమ్మ ఇటీవల కాలంలో మృతి చెందటంతో వారి కుటుంబాన్ని పరామ ర్శించడానికి మాజీ రాజ్యసభ సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎన్ తులసి రెడ్డి శనివారం మద్దిపాడు మండలం గుండ్లసముద్రం చేరి దేవరపల్లి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను తులసిరెడ్డి పరామర్శించారు. తులసి రెడ్డితో పాటు పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డికి ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ మూడవ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నంద్యాల జిల్లా నంద్యాల పట్టణానికి చెందిన ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవ స్థాపకురాలు బి స్వాతి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో స్వచ్ఛందంగా సేవ చేస్తున్న యజమానులను అందరిని గౌరవంగా ఉత్తమ సేవా పురస్కార్ అవార్డుతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి రామకృష్ణ డిగ్రీ కాలేజ్ నంద్యాల యాజమాన్యం వారు శ్రీమతి ప్రగతి, ప్రిన్సిపల్ కెబివి సుబ్బయ్య, ఆత్మీయ సేవా సంస్థ వ్యవస్థాపకులు బి స్వాతి, నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ శాఖ చైర్మన్ పర్ల దస్తగిరి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి పలు రకాల సేవలు కొనసాగిస్తున్న బి స్వాతిని అభినందించారు. స్వాతి మాట్లాడుతూ మిగులు భోజనాలు పంచటం రైల్వే స్టేషన్ ముందర నిర్భాగ్యంగా పడి ఉన్న అభాగ్యులకు సేవలు చేస్తూ ఉంటానన్నారు అలాంటి వారికి సేవ చేయడం నేను భాగ్యంగా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ద్వారా దాతల సహకారంతో నిరంతరం కొనసాగిస్తామని బి యస్ నారాయణరెడ్డి తెలియజేశారు. సంస్థ సెక్రెటరీ బి వెంకటసుబ్బయ్య ఆపద్బాంధవ సేవా సంస్థ సెక్రటరి సురేష్ కుమార్ విశ్రాత ప్రిన్సిపాల్ మురళీకృష్ణ హోమియోపతి వైద్యురాలు శశికళ, మూల మఠం ఆలయ చైర్మన్ వెంకటరెడ్డి, శంకర్ ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధాశ్రమము వ్యవస్థా కులు నాగేంద్ర సుబ్బారాయుడు తదితర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పాల్గొన్నారు.

200 సంవత్సరాల నాటి చెట్టు తరలింపు

- వేరే ప్రదేశంలో పునః ప్రతిష్ఠ

విశాలాంధ్ర -ఒంగోలు: రానున్న తరాలకు విజ్ఞానం, సంపదలుతో పాటుగా వృక్ష సంపదలు కూడా అందించా లని లక్ష్యంతో 200 సంవత్స రాల నాటి చెట్టును తొలగించి చీమకుర్తిలో పునఃప్రతిష్టించడం జరిగిందని వృద్ధ సుధా సేవకులు అశోక్ పేర్కొన్నారు. ఒంగోలులోని కర్నూలు రోడ్డులో చుండూరి పెట్రోల్ బంక్ పక్కన ఉన్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి ఖాళీ స్థలంలో 200 సంవత్సరాల వయస్సు ఉన్న రావి చెట్టు ఉంది. అయితే ఈ స్థలాన్ని ఖాళీ చేయుటలో భాగంగా చెట్టును తొలగించాలని బూచేపల్లి కోడలు నాగలక్ష్మి భావించారు. విషయం తెలుసుకున్న వృద్ధ సుధా సేవకులు నాగలక్ష్మి ని సంప్రదించి వృక్షాన్ని జీవంతో తొలగించి దానిని చీమకుర్తిలో పున ప్రతిష్టిస్తామని, దానికి అనుమతించాలని కోరారు. బూచేపల్లి నాగలక్ష్మి దీనికి అనుమతి తెలపడంతో రావి చెట్టును తొలగించి దానిని చీమకుర్తిలో పునః ప్రతిష్టించడం జరిగింది. వృద్ధసుధ సేవకులు కిషోర్, శ్రేయ న్ మూర్తి, అజయ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆలయ శత వార్షికోత్సవం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని గన్నవరం గ్రామంలో 1924వ సంవత్సరంలో నిర్మించిన శ్రీ గంగా కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానంకు శతవర్ష వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కాళహస్తి హరిబాబు, నల్లపనేని రంగయ్య చౌదరి ఒక ఒక ప్రకటనలో తెలిపారు.1924 ఆగస్టు 7 తేదీన ధర్మకర్తలు కాళహస్తి పిచ్చయ్య, వెంకట రమణమ్మ దంపతులు ఆలయం నిర్మించారు. అప్పటినుండి ఇప్పటి వరకు స్వామివార్లకు దూప,దీప నైవేద్యాలు క్రమం తప్పకుండా కాళహస్తి వంశీకులు నిర్వహిస్తున్నారు. వంద సంవత్సరాలైన సందర్భంగా నేడు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. పరిసర గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

ఒరాఫో జ్యువెల్స్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక బ్రాడీపేటలో ఒరాఫో జ్యువెల్స్ బ్రాండ్ నూతన షోరూం ను బలగం సినిమా ఫేమ్, సినీ నటి కుమారి కావ్య కళ్యాణ్ రామ్, ఎమ్మెల్యే గల్లా మాధవి సంయుక్తగా శనివారం ప్రారంభించారు. షోరూం డైరెక్టర్ కళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ 2018లో తమ మొదటి షోరూంను హైదరాబాద్‌లో స్థాపించటం జరిగిందన్నారు. వ్యాపార విస్తరణలో భాగంగా తమ మూడవ షోరూంను గుంటూరులో ప్రారంభించినట్టు తెలిపారు. వినియోగదారుల అభిరుచులను ఆకర్షించ దానికి అవసరమైన వెండి అభరణాలు రూపొందించారని తెలిపారు.

సామాజిక సేవలు ప్రశంసనీయం: మురళి

విశాలాంధ్ర - చీరాల : నేతాజీ సేవా సమితి సామాజిక సేవలు ప్రశంసనీయమని ఇన్కమ్ టాక్స్ అధికారి మురళి అన్నారు. నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం చిన్న రథం సెంటర్లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ నేతాజీ సేవా సమితి ప్రతినిధులు, సామాజిక సేవా దృక్పథంతో చేస్తున్న సేవలను అభినందనీయమన్నారు. నేతాజీ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని, సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. తొలుత బోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వతంత్రం కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలు భావి తరాలకి తెలియ జేయాలనీ, ప్రతీ ఇంటిపై జెండా ఎగురవేయాలన్నారు. అనంతరం రిక్షా కార్మికులు, యాచకులు, పారిశుద్ధ్య కార్మికులు వంద మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు చుండూరి కృష్ణమూర్తి, పవని భాను చంద్రమూర్తి, సభ్యులు అబ్బు రమేష్ రామారావు, మణిబాబు, రవి కుమార్, చంద్రమౌళి, కొత్త వెంకటేశ్వర్లు, మహానంది తదితరులు పాల్గొన్నారు.

శ్రావణమాసం లక్ష్మీ ప్రదాయిని

విశాలాంధ్ర - రేపల్లె : టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటు మెరక జలార్తమ్మ కాలనీ ఎస్టీ కాలనీలో నిర్మాణమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రెండవ శనివారాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్సంగ కార్యక్రమం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ హిందూ ధర్మంలో స్వామివారి అనుగ్రహం లభించి ముక్తి లభించటానికి నవవిధభక్తి మార్గాలు ఉన్నాయని వాటిలో భజన సంకీర్తన చాలా ముఖ్యమైనదని, స్వామివారి కీర్తన ద్వారా అన్నమయ్య, త్యాగయ్య, భక్త రామదాసు, భక్తతుకారం వంటి వారు స్వామివారి అను గ్రహం కలిగి ముక్తి పొందారన్నారు. కావున అందరూ నామ సంకీర్తన చేస్తూ ప్రశాంతతని, మానసిక ఆనందాన్ని పొందవచ్చన్నారు. శ్రావణమాసం లక్ష్మి అమ్మ వారిని పూజించటం వల్ల సకల సౌభాగ్యాలు కలుగుతాయన్నారు. ఈ సందర్భంగా శ్రీ మహావిష్ణు భజన భక్త బృందం వారు భజన సంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు,రేపల్లె చెంచయ్య,శ్రీకృష్ణయ్య, బొల్లిముంత సుందరామిరెడ్డి, కామయ్య, వీర రాఘవయ్య, పున్నమ్మ అర్చకులు కట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సీసాలు పట్టివేత

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె సెగ్మెంట్ పరిధిలోని నగరం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఆర్‌విఎస్ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది నిజాంపట్నం హార్బర్ వద్ద పీత వీరరాఘవమ్మ అనే మహిళ వద్ద అక్రమంగా కలిగి ఉన్న 24 మద్యం బాటిల్స్‌ను శనివారం స్వాధీన పరుచుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా నిజాంపట్నం మండలంలోని పరిషవారిపాలెంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది ఆకస్మికంగా దాడులు చేసి తుమ్మ చెట్లలో అక్రమంగా బెల్లపు ఊట కాస్తున్న డ్రమ్ములను 300 లీటర్ల ఓటను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. అధవల గ్రామ పొలరేవు ఉత్తర దిక్కుగా తుమ్మచెట్ల పదాలలో 60 లీటర్లు బెల్లపు టను ధ్వంసం చేసినట్లు ఎన్ఫోర్స్మెంట్ అధికారి తెలిపారు. ఈ దాడుల్లో సిఐ ప్రసాద్ సిబ్బంది చిలకా రాజు, గోపికృష్ణ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ బాధిత చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : హెచ్ఐవీ బాధిత చిన్నారులకు ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. రోష్ని సర్వీంగ్ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోష్ని సర్వీంగ్ సొసైటీ అధ్యక్షుడు జిలాని బాష మాట్లాడుతూ ప్రతి రెండో శనివారం హెచ్ఐవీ బాధిత చిన్నారులకు, రెండో గురువారం హెచ్ఐవీ బాధితులకు ఆరోగ్య శిబిరాలు ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నెహరాహిన్, అనిత, సుభాని, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చదువులే భవిష్యత్తుకు పెట్టుబడి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మార్టూరు : ఉన్నత చదువులే విద్యార్థుల రేపటి భవిష్యత్తుకు పెట్టుబడి, విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.శనివారం వలపర్ల జిల్లా పరిషత్ హై స్కూల్, మార్టూరు జిల్లా పరిషత్ హైస్కూల్ వంద మంది విద్యార్థులకు ఏకం యూఎస్ఏ,ఎఫర్ట్, పిజిఎస్ఎఫ్ సంస్థల ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్లను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో ఏదైనా సాధించాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. చదువు విజ్ఞానాన్ని తెలివితేటలను పెంచుతుందన్నారు. చదువులకు పేదరికం అడ్డు కాదన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులకు తమ వంతు కర్తవ్యంగా మంచి సంకల్పంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేలా దూర ప్రాంత విద్యార్థులకు సైకిల్ అందించేందుకు ముందుకు వచ్చిన ఆయా సంస్థల ప్రతినిధులందరికీ అభినందనలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యానందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేలా కార్పొరేట్ విద్యను అందించేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఏమి ఆశించకుండా నిస్వార్థ సేవ భావంతో పనిచేసిన ఆయా సంస్థల ప్రతినిధులను అభినందించారు. తన చిన్నతనంలో అనేకమంది విద్యార్థులు దూర ప్రాంతం వెళ్లేందుకు సైకిల్ కొనుగోలు చేసే ఆర్థిక పరిస్థితి లేక చదువులు మానేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తనకు తన తల్లిదండ్రులు ఎంతో కష్టపడి సెకండ్ హ్యాండ్ సైకిల్ కొని ఇచ్చారని తాను ఏడవ తరగతి కోనంకి నుంచి వలపర్ల హైస్కూల్‌కు వచ్చి చదువుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. తొలుత ఎన్.ఎస్.సి.సి విద్యార్థులు ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏకం యూఎస్ఏ ఆర్గనైజర్ శుద్ధ మాల అర్పనాకుమారి,ఎఫర్ట్ మోహన్ రావు,డాక్టర్ సుధాకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పేద మహిళకు కుట్టు మిషన్ వితరణ

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో రోటరీ పూర్వ అధ్యక్షులు హాజీ సయ్యద్ మౌలాలి పుట్టినరోజు సందర్భంగా శనివారం స్థానిక రోటరీ కార్యాలయంలో, మౌలాలి సౌజన్యతో పట్టణానికి చెందిన పేద మహిళ దాసరి ఉమాగౌరికి కుట్టు మిషన్ వితరణ చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా అనవసరమైన ఆడంబరాలతో డబ్బు వృధా చేయకుండా, ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసి ఒక పేద కుటుంబ పోషణకు అండగా నిలిచి ఆదర్శ ప్రాయుడైనాడని దాత మౌలాలిని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ మౌలాలి సామాన్యస్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదిగి కూడా వినమ్రంగా అందర్నీ గౌరవించే గొప్ప వ్యక్తి అని, రాష్ట్ర ప్రభుత్వం నుండి శ్రామిక రత్న అవార్డు అందుకున్న వ్యక్తిని, అద్దంకిలో ఏ మంచి కార్యక్రమానికైనా సహాయ మందించే మంచి మనిషని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, సహాయ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళీకృష్ణ, డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి,పుట్టంరాజు శ్రీ రామ చంద్రమూర్తి, పసుపులేటి ఆంజనేయులు, అళహరి హరి ప్రసాద్,సంకా సుబ్రహ్మణ్యం (బాబు), నర్రా శ్రీ లక్ష్మీ మౌలాలికి శుభాకాంక్షలు తెలిపారు. మిషన్ అందుకున్న ఉమాగౌరి మాట్లాడుతూ, తనకు మిషన్ అందించి, తమ కుటుంబ ఉపాధికి తోడ్పడిన మౌలాలికి, రోటరీ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీమాదిరాజు పేర్రాజు కుంట-బొమ్మనంపాడు

టెండరు ప్రకటన

బాపట్ల జిల్లా అద్దంకి మండలం బొమ్మనంపాడు గ్రామములోని **శ్రీమాదిరాజు పేర్రాజు కుంట** సంస్థ యొక్క ఈక్రింది పనులకు గాను 5వ తరగతి రిజిష్టర్ సివిల్ కాంట్రాక్టరుల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.సదరు పనికి గాను **తేది 11-8-2024 ఉదయం 10 గంటల నుండి ది 23-8-2024 వతేది సాయంత్రం 5గంటల వరకు** దరఖాస్తులు స్వీకరించబడును. **టెండరు షెడ్యూలు ది.23-8-2024 ఉదయం 10గంటల నుండి 24-8-2024 సాయంత్రం 5గంటల వరకు** ఇవ్వబడును.

టెండరు దరఖాస్తుతో పాటు టెంటరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ గా కాని నగదు చెల్లించి రశీదు జతపరచవలెను.సీల్డ్ కవర్లు **తేది 25-8-2024వ తేది ఉదయం 10 గంటలకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4గంటలకు** దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం నందు కార్యనిర్వహణాధికారిచే తెరవబడును.

వ. నెం.	పనిపేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూల్ ఖరీదు	పనిపూర్తి చేయుకాలం
1.	కుంట నందు జంగిల్ క్లియరెన్సు	3,50,000/-	3,500/-	500 /-	2 నెలలు

ఏకారణం చేతనైనను కారణం తెలపకుండా టెండర్లు తిరస్కరించు అధికారం కార్యనిర్వహణాధికారికి కలదు.

సం/- కార్యనిర్వహణాధికారి

శ్రీరామయ్య కుంట సంస్థ -వెంకటాపురం

టెండరు ప్రకటన

బాపట్ల జిల్లా అద్దంకి మండలం వెంకటాపురం గ్రామములో ని **శ్రీరామయ్య కుంట సంస్థ** యొక్క ఈక్రింది పనులకు గాను 5వ తరగతి రిజిష్టర్ సివిల్ కాంట్రాక్టరుల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.సదరు పనికి గాను **తేది 11-8-2024 ఉదయం 10 గంటల నుండి ది .23-8-2024 వతేది సాయంత్రం 5గంటల వరకు** దరఖాస్తులు స్వీకరించబడును.టెండరు షెడ్యూలు **ది.23-8-2024 ఉదయం 10గంటల నుండి 24-8-2024 సాయంత్రం 5గంటల వరకు** ఇవ్వబడును.

టెండరు దరఖాస్తుతో పాటు టెంటరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ గా కాని నగదు చెల్లించి రశీదు జతపరచవలెను.సీల్డ్ కవర్లు **తేది 25-8-2024వ తేది ఉదయం 10 గంటలకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4గంటలకు** దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం నందు కార్యనిర్వహణాధికారిచే టెండర్లు తెరవబడును.

వ. నెం.	పనిపేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూల్ ఖరీదు	పనిపూర్తి చేయుకాలం
1.	కుంట నందు జంగిల్ క్లియరెన్సు	5,00,000/-	5000/-	500 /-	2 నెలలు

ఏకారణం చేతనైనను కారణం తెలపకుండా టెండర్లు తిరస్కరించు అధికారం కార్యనిర్వహణాధికారికి కలదు.

సం/- కార్యనిర్వహణాధికారి

అంబేద్కర్ విగ్రహంపై దాడికి నిరసనగా రాస్తారోకో

విశాలాంధ్ర - పర్చూరు : విజయవాడలోని అంబేద్కర్ విగ్రహంపై దాడికి నిరసనగా పర్చూరులో దళిత సంఘాల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శనివారం పర్చూరు బొమ్మల సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. జై భీం అంటూ నినాదాలు చేశారు. దళితుల జోలికి వస్తే ఊరుకునేది లేదని దళిత నాయకులు హెచ్చరించారు. తమ ఆరాధ్యదైవం అంబేద్కర్ విగ్రహంపై దాడికి ప్రయత్నించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. నాగులపాలెం దళితవాడలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కూడ పూలమాలలు వేసి నివాళులర్పించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు కూరాకుల ఇస్సాకు, గేరా స్వరాజ్ కుమార్, జూపూడి రోశయ్య, ఎడ్ల జయరాజు, కొట్టే ప్రభుదాసు, కూరకుల చెంచు, కాకి అశోక్, బిళ్ళా రాజేష్, విజయ్, మద్దిరాల సంతారావు, యెహోషువ, నల్లమోతు శ్యాంబాబు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు కలెక్టర్ కార్యాలయం ప్రాంగణ ంలో గల ప్రెస్‌క్లబ్ పునరుద్ధరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్ట్ ఇండియా జాతీయ కార్యదర్శి తోట సంగమేశ్వర రావు(సంగమ్) ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గుంటూరు ప్రెస్ క్లబ్ విశాల మైన భవనంలో దీర్ఘకాలం పాటు జర్నలిస్టుల సంక్షేమంతో పాటు ప్రజా చైతన్యా నికి ఒక కేంద్రంగా ఉండిందని, అయితే గత కొన్నాళ్లుగా అక్కడ స్తబ్ద వాతా వరణం ఏర్పడిందని ఇటువంటి వాతావరణం తొలగించి గుంటూరు ప్రెస్ క్లబ్ కొనసాగింపు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

విద్యుత్ దీపాలతో ప్రకాశం బ్యారేజ్

విశాలాంధ్ర-తాడేపల్లి: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకుని ప్రకాశం బ్యారేజీని రంగు రంగుల విద్యుత్ దీపాలతో ఆకర్షణీ యంగా తీర్చిదిద్దారు. దీంతో విద్యుత్ దీపకాంతులతో ప్రకాశం బ్యారేజ్ శోభాయమా నంగా కనువిందు చేస్తూ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. మరో వైపు విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరుతున్న వరదనీటితో నిండు కుండలా జలకళతో కృష్ణమ్మ కళకళలాడు తోంది. దీనికి తోడు బ్యారేజ్ పిల్లర్‌లకు అమర్చిన రంగు రంగుల విద్యుత్ దీపాల కాంతులలో పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహిస్తున్న కృష్ణమ్మ సొగసులను వీక్షిస్తోన్న సందర్శకులు పరవశంతో ముగ్దులవుతున్నారు. స్థానిక ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుండి దుర్గమ్మ దర్శనార్థం విజయవాడ వచ్చే అశేష భక్తులు సైతం ఇంద్రధనస్సును చీరగా కట్టుకున్న రీతిగా రంగు రంగుల దీపకాంతులతో వెలుగొందుతున్న కృష్ణమ్మను చూసి సంబరపడుతున్నారు.

ప్రజ్ఞం పంచాయతీలో ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : గత 12 సంవత్సరాల నుంచి తీర ప్రాంతం వెంబడి అర కొర వసతు లతో ఏళ్ల తరబడి వెట్టిచాకిరికి సతమతమవుతూ నివసిస్తున్న యానాది కుటుంబాల వారి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని సిఫార్డ్ డైరెక్టర్ కొమరా బత్తుని రవి ప్రదీప్ అన్నారు. శనివారం సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ గిరిజన దినోత్సవం వేడుకలు నియోజకవర్గంలోని ప్రజ్ఞం పంచాయతీలో లక్ష్మీపురం యానాది సంఘంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కొమరాబత్తిని రవి ప్రదీప్ మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల కన్నా బాగా వెనుకబడిన వారు యానాదులని, ఈనాటికి కూడా వారు మౌలిక సదుపాయాల లేమితో ఊరు వెలుపల, కాలవ గట్ల పైన అరకొర సదుపాయా లతో ఆయా కుటుంబాలు చాలా ఇబ్బందికర పరిస్థితు లలో దుర్భర జీవితాలు గడుపుతున్నాయి. అనారోగ్య వాతావరణంలో నివసిస్తూ ఉన్నారని అందువలన వారి సమగ్ర అభివృద్ధి కొరకు తాము గత కొన్ని సంవత్సరాలుగా ఆయా కుటుంబాలలోని మహిళలు, పిల్లలే లక్ష్యంగా చేసుకొని వివిధ అభివృద్ధి కార్యక్ర మాలను అమలు చేస్తున్నామనారు. ప్రత్యేకించి విద్యా ఆరోగ్య కార్యక్రమాలుపైన ప్రత్యేకమైన శ్రద్ధను ఉంచటం జరుగుతుందని, రెమెడీయల్ స్కూల్స్, ఆరోగ్య శిబిరాలు, సీజన్ వారీగ నిర్వహిస్తూ ఉన్నామని తెలియజేశారు. యానాదుల అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామని అందుకోసం వారికి ప్రభుత్వ సహకారంతో మరుగుదొడ్ల నిర్మాణం, గృహ నిర్మాణాలు కూడా కొన్ని కాలనీలలో చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మన రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులను, ప్రభుత్వం అందజేస్తున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలను, అనేక యానాది కుటుంబాలు ఈనాటికీ పొందలేకపోతున్నారని ఈ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇప్పటికైనా అటు ప్రభుత్వం, ఇటు స్వచ్ఛంద సేవా సంస్థలు సామాజిక బాధ్యతగా యానాదుల యొక్క కనీస అవసరాలు మౌలిక సదుపాయాలు తీర్చేం దుకు కృషి సల్పాలని కోరారు. ఈ గిరిజన దినోత్సవ వేడుకలలో జిల్లా యానాది సంఘం నాయకులు కొమరగిరి నాగేశ్వరరావు, చలివేంద్రం వెంకయ్యలు మాట్లాడారు. లక్ష్మీపురం గ్రామ యానాది సంఘాల పెద్దలు గ్రామంలోని అన్ని కుటుంబాల వారు తమ తమ పిల్లలతో, పెద్దలతో ఈ అంతర్జాతీయ గిరిజన దినోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ కో-ఆర్డినేటర్ అడుసుమల్లి ప్రభాకరరావు, యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రోగ్రాం జిల్లా కో-ఆర్డినేటర్ బదుగు కిషోర్, ప్రోగ్రామ్ ఆర్గనైజర్ జాలాది దేవదానం, చైల్డ్ రైట్స్ ప్రోగ్రాం నిజాంపట్నం మండల కో-ఆర్డినేటర్ బేతపూడి నాగేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

మంటల్లో చిక్కుకొని గేదెలు మృతి

కొన్ని పశువులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - రేపల్లె : అరవపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో తెనాలి సోమయ్య, తెనాలి వెంకట సుబ్బారావు పశువుల చావిడిలు రెండు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఆ సమయంలో పశువులు చావిడిలో ఉన్నా 5 పశువులు,2 దూడలు, మంటలలో చిక్కుకుని తీవ్ర కాలిన గాయాలతో ఇబ్బంది పడుతున్న విషయాన్నీ రైతులు గమనించి ఇరుగు పొరుగు వారి సహకారంతో మంటలను నీరు పోసి ఆపివేశారు. వెంటనే రాత్రి 12:30 గంటలకు పశు సంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ నాంచారయ్యకి ఫోన్ ద్వారా జరిగిన సంఘటనను తెలియచేయ్యగానే వెంటనే రేపల్లె మండల పశువైద్యాధికారి సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని తక్షణ అత్యవసర వైద్య సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. వెంటనే డాక్టర్ ప్రవీణ్ కుమార్ వారి సిబ్బందితో అక్కడకు చేరుకొని కాలిన గాయాలతో విలవిల లాడుతున్న పశు వులకు వైద్య సహాయం అందించారు. ఇందులో ఒక గేదె ఒక పడ్డ చనిపోయిందని మిగతా 3 చూడి గేదెలు, ఒక దూడ, ఒక చూడి గేదె ఆరోగ్య పరిస్థితి విషమం గాను, మిగిలిన పశువులు ఆరోగ్య పరిస్థితి నిలకడగాను వుందని పశువైద్యులు తెలియజేశారు. ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పశువుల కాపర్లు సంబంధిత అధికారులకు తెలియజేశారు.

ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని ఆటోనగర్ కాంప్లెక్స్ సెంటర్ వద్ద ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో శనివారం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖపట్నంలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమితి సమావేశాలలో పోరాటాల రూపకల్పన చేసి దశాబ్దాల కాలంగా కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తిరిగి అమలు చేయాలని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని మన రాష్ట్రంలో విశాఖపట్నంలో ఉన్న ఉక్కు పరిశ్రమను ప్రైవేటీ కరణ చేయకుండా నిలుపుదల చేయుటకు ఆంధ్రప్రదేశ్‌లో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునర్నించేందుకు, ఆటో కార్మిక రంగాన్ని పరిశ్రమగా గుర్తించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి పావలా వడ్డీకే ఆటోలు ఇప్పించే విధంగా జాతీయ సమితి నిర్ణయాలు తీసుకొని పోరాట కార్యక్రమాలు నిర్ణయించేందుకు వీలుగా సెప్టెంబర్ మూడవ తేదీ నాడు జరిగే కార్మిక ప్రదర్శనలో గుంటూరు జిల్లా నుంచి సంఘటిత, అసంఘటిత కార్మికులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల డేవిడ్‌రాజు, రామిశెట్టి శ్రీనివాసరావు, పి.ఈశ్వరరావు, రామిరెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి, నూకరాజు శివ పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్‌కు మరిన్ని సౌకర్యాలు కల్పించాలి

పెమ్మసానికి ఏపీ సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ పథకం (సీజీహెచ్ ఎస్) వెల్‌నెస్ సెంటర్‌కు మరిన్ని ఆరోగ్యపరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్‌ను ఏపీ సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్ల సంఘం కో-ఆర్డినేటర్ గుమ్మడి సీతారామయ్య చౌదరి కోరారు. శనివారం కలెక్టరేట్ ఎదు రుగా ఉన్న సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ తని ఖీకి వచ్చిన పెమ్మసానిని ఆయన కలిసి వారి సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. గుం టూరు వెల్‌నెస్ సెంటర్‌ను అప్ గ్రేడ్ చేయా లని, ఇక్కడ అన్ని వైద్య, పరీక్షా సదుపాయాలు కల్పించాలని మంత్రిని కోరారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలకు కలిపి ఒక్క వెల్‌నెస్ సెంటర్ మాత్రమే ఉన్నందున పెన్ష నర్లు, ఉద్యోగులు తమ ఆరోగ్య అవసరాలకు ప్రతీసారి గుంటూరుకు రావడం వ్యయ ప్రయాసలతో కూడుకుందని ఆయన ఎదుట ఆవేదననే వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సీజీహెచ్ఎస్ డాక్టర్లు ఎంసీహెచ్.కోటేశ్వర రావు, డి.తుకారామ్, బేగం అయోషా, రామారావు, మురళీ తదితరులు ఉన్నారు.

విజయకీలాద్రిపై ఘనంగా సుదర్శన స్వామి తిరునక్షత్ర మహోత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లి : జై శ్రీమన్నారాయణ పరమహంస పరివ్రాజకులు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయరు స్వామి వారి మంగళా శాసనములతో విజయకీలాద్రి దివ్యక్షేత్రముపై శ్రీమన్నారాయణుడి శ్రీహస్తంలో ఆభరణంగాను, శత్రువులకు ఆయుధంగాను దర్శనమిచ్చే సుదర్శన స్వామి తిరునక్షత్ర మహోత్సవము శనివారం ఉదయం పంచామృత అభిషేకము సర్వరక్షాకర సుదర్శన హోమం, పూర్ణాహుతి, కుంభప్రోక్షణ, తీర్థ ప్రసాద గోష్టితో కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

12న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణ, రూరల్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కార మార్గం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం మంగళగిరి పట్టణ పరిధిలోని ఈద్గాలో ఈ నెల 12న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించ నున్నారని తహశీల్దార్, నగరపాలక సంస్థ అధికారులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో పాటు పలువురు అధికారులు పాల్గొంటారని చెప్పారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చీమకుర్తి : మాజీమంత్రి శిద్దా రాఘవరావు పుట్టినరోజు వేడుకలు, మనవడు విహాన్ పుట్టిన రోజు వేడుకలు శనివారం శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా జరిగాయి. గోల్డెన్ గ్రానైట్ ఏ.గిరి ఆధ్వర్యంలో పుట్టిన రోజు ఏర్పాట్లు మిన్నంటాయి. తమ అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా సుధీర్ కుమార్‌లకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేశారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలు అందరి మన్ననలు పొందాయి. చీమకుర్తికి చెందిన భదిరధుల పాఠశాల విద్యార్థులకు నూతన వస్త్రాలు, పేపర్ డెలివరీ బాయ్స్‌కు నూతన వస్త్రాలు, ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న యువకునికి ఆర్థిక సాయంతో పాటుగా చీమకుర్తికి చెందిన ఫోటో గ్రాఫర్ సుబ్బయ్యకు టీవీ బహుకరణ, చీమకుర్తి పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు నోట్ బుక్స్‌ను అందజేసి దాతృత్వం చాటుకున్నారు. దర్శి పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు అన్నదానాలు పెద్ద ఎత్తున ఆయన అభిమానులు నిర్వహించారు. అభిమానుల ఆత్మీయ శుభాకాంక్షలు సందర్భంగా చిమకుర్తి హరిహర క్షేత్రం సందడిగా మారింది. జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ శిద్దా రాఘవరావుకు శుభాకాంక్షలు తెలిపారు. చిమకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖులు, ముఖ్యంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి అభిమానులు భారీగా తరలివచ్చారు. తమ నాయకుడు శిద్దా రాఘవరావు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు

తీరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు రావూరి కాశీ రంగ జనార్ధన్ రావు, జలదంకి కృష్ణారావు, కొత్తూరి శ్రీ రంగ నాయకులు, రాష్ట్ర వాసవి సేవా దళ్ చైర్మన్ పెనుగొండ శ్రీను,రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ కార్యదర్శి చి నిగేపల్లి సురేష్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్, చలువాది బదరీ నారాయణ, మండల ఆర్యవైశ్య నాయకులు, వాసవి మహిళలు, చీమకుర్తి ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో తమ నాయకుడు శిద్దా రాఘవరావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు అజీమ్, మండవ శ్రీను, మండవ గోపి, మన్నం ప్రసాద్, గొట్టిపాటి రాఘవ, ఆర్య వైశ్య మహా సభ మాజీ అధ్యక్షులు పెనుగొండ సుబ్బా రాయుడు, బొమ్మిసెట్టి కిరణ్,గ్రంథి శ్రీహరి,నూకల

భారీగా తరలి వచ్చిన అభిమానులు

సురేంద్ర,నూకల సుబ్రమణ్యం, చలగండ్ల హనుమంత రావు, వేమ శ్రీనివాసరావు, అంకరావు, డా.జవహర్ తో పాటు చీమకుర్తి కి చెందిన గ్రానైట్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు రాఘవరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఒంగోలులో...

మాజీమంత్రి శిద్దా రాఘవ రావు జన్మదిన వేడుకలు సందర్భంగా ఒంగోలులో వారి నివాసంలో వైభవంగా నిర్వహించారు. బల్లికురవ లక్ష్మి గ్రానైట్ మేనేజర్ ఉప్పుటూరి కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకు మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు కట్ చేశారు. ఒంగోలుకు చెందిన ప్రముఖులు శిద్దా పాండురంగారావు,శిద్దా బాలాజీ,శిద్దా సురేష్,శిద్దా భరత్,మంత్రి శ్రీనివాసరావు,టీ.అరుణ, గుమ్మడి సాయి బాబు, జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ. ఎమ్.శివరామ్, గుప్తాస్ వీర బాబు, సివిల్ ఇంజనీర్ ఇలింద్ర సత్యనారాయణ,ప్రణీత్,రంగ మన్నార్,అద్దంకి మురళీ కృష్ణ,రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పమిడి వెంకటరావు, గ్రంథి కార్తీక్, చలువాది హనుమం తరావు, రావిపూడి లక్ష్మి నారాయణ, సత్య సాయి సేవా సంఘం ప్రతినిధులు, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, లాయర్ పేట సాయి బాబా మందిరం నిర్వాహకులు గ్రానైట్ సంస్థలకు చెందిన ప్రముఖులు,న్యాయవాదులు, శిద్దా రాఘవరావుకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు,శిద్దా సుధీర్ కుమార్, మన్యం ఫణికుమార్ దంపతులకు శ్రీ హరిహర క్షేత్రం ఆలయ అర్చకులు, శ్రీ శైలం వేద పండితులు,తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు వేద ఆశీర్వాదాలు అందజేశారు.

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ బద్ధమైన హక్కులను కాల రాస్తుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలోవిమర్శించారు. న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించకూడదన్నది ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. మోడీ పాలనలో ఎన్నికల సంఘం ప్రజా స్వామ్య బద్ధంగా కాకుండా నియంత పాలనను అమలు చేస్తున్నట్లుగా ఉందని ఆరోపిం చారు. ప్రధాన రాజకీయ పార్టీలుగా చెలామణి అవుతున్న కొన్ని కార్పొరేట్ రాజకీయ పార్టీల కుట్రలో భాగంగానే ఇతర రాజకీయ పార్టీలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. న్యాయస్థానాలను ఆశ్రయించటానికి వీలు లేదనటం ప్రజాస్వా మ్యం అవుతుందా అని ప్రశ్నించారు. ఆర్టికల్ 226 ఉద్దేశాన్ని ఎన్నికల సంఘం వక్రీకరిస్తుందని ఆరోపణలను ఎదుర్కొంటున్న ఎన్నికల సంఘం ముందే బాధితులు మొర పెట్టుకోవాలనటం ఎన్నికల సంఘానికి సబబు కాదని మేడా శ్రీనివాస్ హితవు పలికారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మతం ప్రాతిపదికన కాకుండా కులం ప్రాతిపదికన దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిం చాలని కోరుతూ గుంటూరు పట్టణ క్రైస్తవ సంఘాల సమాఖ్య ప్రతినిధులు రెవ జి.సతీష్ బాబు, పాదర్ చంద్రమోహన్ నుదురుపాటి అధ్వర్యంలో జాతీయ క్రైస్తవ నిరసన దినం పాటించారు. స్థానిక సెయిట్ మాథ్యూస్ వెస్ట్ పారిస్ చర్చి నుండి ఆంథోనీ వారి చర్చి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ సతీష్ బాబు మీడియాతో మాట్లాడుతూ 1950 రాష్ట్ర పతి ఉత్తర్వులో 3వ పేరా తొలగించాలని డిమాండ్ చేశారు. దీని కారణంగా దేశంలో దళిత క్రైస్తవులు వివక్షతకు గురి అవుతున్నారని విమర్శించారు. దళిత క్రైస్తవులకు రాజ్యాంగం కల్పించిన హక్కులకు విఘాతం కలిగించే అశాలను నిర్మూలించి క్రైస్తవులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై గత 70 యేళ్లుగా వివాదం జరుగుతూనే ఉంది. దీనిని వ్యతిరేకిస్తూ మతం ప్రాతిపదికన కాకుండా కులం ప్రాతిపదికపై అంద రికీ సమానంగా రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమ ంలో పాదర్ చంద్రమోహన్ నుదురుపాటి, క్రైస్తవ నాయకులు రెవ్ విల్సన్, రెవ చక్రధర్, రేవ్ ఆశీర్వాదం, మనోహర్, కార్పొరేటర్ బూసి రాజ్యలత, క్రైస్తవ నాయకులు కర్ర హనిక్ బెంజిమెన్, వివిధ సంఘాల పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

కేసుల విచారణ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలులో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ దామోదర్‌ను బిజెపి ఒంగోలు నియోజక వర్గం కన్వీనర్ యోగయ్యాయదవ్ కోరారు. ఒంగోలు అసెంబ్లీ పరిధిలోని వివిధ భాధ్యతలు కలిగిన బిజెపి నాయకులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించా లని యోగయ్య యాదవ్ విన్నవించారు. గత ప్రభుత్వ కాలములో ప్రకాశము జిల్లాలో ముఖ్యముగా ఒంగోలు అసెంబ్లీ పరిధిలోని ఒంగోలులో దాదాపు 300కోట్ల రూపాయల వరకు నకిలీ స్టాంపులు. భూ దందాలు. భూ కుంభకోణాలు జరిగాయని, దీని మీద సిబిఐ ఎంక్వైరీ వేయాలని బిజెపి ఒంగోలు అసెంబ్లీ తరపున ఆనేక నిరసన కార్యక్రమాలు చేసినా గాని ఆనాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, సిట్ ఎంక్వైరీ పేరుతో మసి పూసి మారేడు కాయ చేశార న్నారు. అసలైన ముద్దాయిలు ఆనాటి మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పక్కనే ఆయన కనుసన్నల్లోనే తిరుగుచున్నా గానీ పట్టించుకోలేదని అసలైన ఆనకొండలు మాజీ మంత్రి పక్కనే తిరుగుతుంటే చిల్లర పైసలకు కక్కుర్తి పడిన వారిని జైల్ పాలు చేసారన్నారు. కేసులను త్వరిత గతిన పరిష్కరించి మోసపోయిన బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. అదేవిధంగా వచ్చేనెల 7న వినాయక చవితి ఉన్నందున గత ప్రభుత్వంలా కాకుండా గల్లీలలో వినాయకుని మండపాలు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులను ఇబ్బంది పెట్టకుండా తక్షణమే మండపాలకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఒంగోలులో ట్రాఫిక్ సమస్య అధికముగా ఉన్నదని తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమములో బిజెపి ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ సీతారామయ్య,జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయారావు. తీగల సత్యవతి,అనిల్,తిరుమల, విజయ్ మోడీ,కటారి సుధాకర్ యాదవ్,ఆంజనేయులు, గుర్రం రంగనాథ్, దేగా సురేష్,కమలాకర్,కొలా వాసు తదితరులు పాల్గొన్నారు.

'ఏఎన్‌యూ బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ చైర్మన్'గా డాక్టర్ వెంకట శివలక్ష్మి గంటా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆఫ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ విభాగ చైర్మన్‌గా ఆర్‌వీఆర్ విద్యా కళాశాల లెక్చరర్ డాక్టర్ గంటా వెంకట శివలక్ష్మిని నియమిస్తూ ఏఎన్‌యూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ శివలక్ష్మి ఈ హోదాలో మూడు సంవ త్సరాలు కొనసాగనున్నారు. తన నియామకానికి సహకరించిన ఏఎన్‌యూ అధికారులకు శివలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఎడ్యుకేషన్ బీఓఎస్ చైర్ పర్సన్ గా శివలక్ష్మీ నియామకం పట్ల బీఈడీ అధ్యాపకులు హర్షం వ్యక్తంచేశారు.

దోమలు... ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులు

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి ఐతానగర్ హయ్యర్ పేటలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంత ఉమాకాంత్ తెలిపారు. దోమలు ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులని, ప్రతి శు క్రవారం డ్రైడే పాటించాలని, నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్త వహించాలని, డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు అవలంబించవ లసిన చర్యల గురించి ప్రజలకు వివరించారు. ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాల చంద్రమౌళి మాట్లాడుతూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై, అవగాహన కల్పిస్తూ, డెంగ్యూ వ్యాధి నిర్మూలిద్దామనే నినాదాలతో అవగాహన కలిగించ డం జరిగిందన్నారు. డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు తెలియజేసే కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో మునిసిపల్ శానిటరీ సెక్రటరీ సుదీప్, హెల్త్ అసిస్టెంట్స్ షేక్ నవీద్, షేక్ రషీద్, సచివాలయ ఆరోగ్య కార్యదర్శి బేబీ, ఆషా కార్యకర్త మాలతి తదితరులు పాల్గొన్నారు.

200వ రోజుకు చేరిన అన్నా క్యాంటీన్ సేవలు

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల గ్రామం రైలుపేటలో రాష్ట్ర విద్యా, ఐటీ, కమ్యూనికేషన్ శాఖా మంత్రి నారా లోకేష్ సహకారంతో ఏర్పా టు చేసిన అన్న క్యాంటీన్ విజయ వంతంగా 200వ రోజు నిర్వహిస్తున్నారు. పేదలకు, బాటసారులకు, హమాలీ లకు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి రైల్వే పనులు చేసుకుంటున్న కూలీ లకు అన్నదానం చేస్తూ ఎంతో ప్రయోజనకరంగా ఉండడం విశేషం. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌లో ప్రత్యేక వంటకాలు చేసి ఆపన్నులకు అందించడం జరిగింది. మంగళగిరి నియోజకవర్గ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహ రావు మాట్లాడుతూ ఇంతటి బృహత్తర పుణ్య కార్యక్రమం తెలుగుదేశం పార్టీ చేపట్టడం దానిలో లోకేష్ తెలుగుదేశం శ్రేణులకు సేవ చేసే అవకాశం ఇవ్వడం అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సక్కా చిరంజీవి, బొజ్జా బాలు, సక్రునాయక్ కన్నెగంటి నాగేశ్వరరావు, జున్నుఖాన్ పాల్గొన్నారు.

కోటేశ్వరమ్మకు సీపీఐ నేతల నివాళి

విశాలాంధ్ర - బాపట్ల : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు తల్లి గంటా కోటేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. ఈ నేపధ్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, గుజ్జుల ఈశ్వరయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ కోటేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోటేశ్వరమ్మ మృతి భాదకరం అని తమె తనయుడు అంజిబాబుకు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు.

ఎస్సై చౌదరి బాధ్యతలు

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండలం నూతన ఎస్సైగా జీవి చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్సై రవిశంకర్ బదిలీపై వెళ్లగా యద్దనపూడి మండలం ఎస్సైగా పనిచేస్తున్న జివి చౌదరి బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శాంతి భద్రతలపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.ఎవరైనా శాంతి భద్రతలకు విగాతకం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లాలో 18 మంది ఎస్ఐలు బదిలీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో 18 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ తుషార్ ద్యూడి శనివారం జారీ చేశారు. ఎం మోహన్‌ని విఆర్ నుంచి రేపల్లెకు బండ్ల భార్గవ్‌ను విఆర్ నుంచి నగరంకు, ఎండి ఫిరోజ్ ఫాతిమాను విఆర్ నుంచి చోడాయపాలెంకు, జి.ఏడుకొండలు విఆర్ నుంచి కొల్లూరుకు, రవి కృష్ణను విఆర్ నుంచి వేమూరుకు, జానకి అమర్వర్ధన్ విఆర్ నుంచి అమర్తలూరుకు, విఆర్ నుంచి బాపట్ల టౌన్‌కు, సిహెచ్ చంద్రావతి విఆర్ నుంచి బాపట్ల టౌన్‌కు, ఆర్ స్వామి శ్రీనివాసులు విఆర్ నుంచి చందోలుకు, బాతిన వినోద్ బాబును విఆర్ నుంచి జేపంగులూరుకు, వి.వెంకట్రావుకు విఆర్ నుంచి కారంచేడుకు, రాజ్యలక్ష్మిని చోడాయపాలెం నుంచి అడవులదీవికి టి. కోటేశ్వరరావును విఆర్ నుంచి రేపల్లెకు, సిహెచ్ ప్రవీణను అద్దంకి మహిళా పోలీస్ స్టేషన్‌కు, బి.అజితాను వెదుళ్లపల్లి నుంచి చీరాల వన్ టౌన్‌కు, షేక్ అబ్దుల్ రజాక్ బాపట్ల టౌన్ నుంచి చీరాల వన్ టౌన్‌కు, ఎం శ్రీనివాసరావును విఆర్ నుంచి చీరాల టూ టౌన్ కు, వి.నాగశ్రీనును వీఆర్ నుంచి చీరాల టూ టౌన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇసుకపల్లి వస్త్ర దుకాణంలో చోరీ

విశాలాంధ్ర - రేపల్లె : ఇసుకపల్లి అయోవా పాఠశాల సమీపంలో గల చేనేత వస్త్ర దుకాణంలో షట్టర్ తాళాలు పగులగొట్టి దుకాణంలో ఉన్న సుమారు రూ.40000లు ఖరీదు చేసే చీరలు,తర వస్త్రాలు,ఏడు వేల రూపాయలు నగదు దొంగలు అపహరించినట్లు పట్టణ ఎస్సై ఏ.హరిబాబు తెలిపారు. షాపు యజమాని తాడిపత్రి మల్లికార్జున రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం ఎస్సై తమ సిబ్బందితో వస్త్ర దుకాణం తనిఖీ చేసి అందులో చోరీకి గురైన వస్త్రాలను వాటి విలువను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిస్వార్థ సేవకుడు, విద్యాదాత కుప్ప స్వామి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పర్చూరు : నిస్వార్థ సేవకుడు విద్యాదాత, జాగర్లమూడి కుప్ప స్వామి చౌదరి అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం కారంచేడు గ్రామం లో ఆయన విగ్రహావిష్కరణ మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావులతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యావేత్తగా కుప్ప స్వామి చౌదరి దేశంలోనే మన ప్రాంతానికి కారంచేడుకు మంచి గుర్తింపు తీసుకువచ్చారన్నారు. సమాజ అభివృద్ధికి తన వంతు కర్తవ్యంగా విశేష సేవలందించారన్నారు. పదవి పదిమంది మేలు కోసమని, తోటివారికి సాయపడటమే జీవిత పరమార్థమని నమ్మి నిరూపించిన మహానుభావుడని కొనియాడారు.

1928లో ప్రప్రథమంగా గుంటూరు జిల్లా బోర్డు అధ్యక్షులుగా ఎన్నుకొనబడి 8సంవత్సరాలు తిరుగులేకుండా తమ సేవలనందించారన్నారు. 1920 నుండి 1937 వరకు మద్రాసు రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా పనిచేశారన్నారు. పరులకు సేవ చేయాలనే దృక్పథంతో పనిచేసిన మంచి మనిషి కుప్ప స్వామి అని కొనియాడారు. ఆయన ఆశయాలను పుణికి పుచ్చుకున్న వారి వారసులు విద్యా వ్యాప్తికి సమాజ అభివృద్ధికి తమ వంతుగా పాటుపడటం అభినందనీయమన్నారు. ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉన్నదన్నారు. తెలుగుదేశం,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

దగ్గుబాటి ఆత్మీయ పలకరింపు

కారంచేడు పర్యటనకు వచ్చిన సందర్భంగా కుప్ప స్వామి విగ్రహావిష్కరణలో మాజీ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ పురందేశ్వరి దంపతులు ఎమ్మెల్యే ఏలూరిని ఆత్మీయంగా పలకరించారు. ఒకే వేదికపై ఇరువురు మధ్య సాగిన సంభాషణ అందరిని ఆకట్టుకుంది. అనంతరం దగ్గుబాటి దంపతుల ఆహ్వానం మేరకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో కలిసి వారి నివాసానికి వెళ్లి తేనీటి విందు స్వీకరించారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకుంటే యజమానులపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా పరిధిలోని హోటల్లు, లాడ్జిలు, రిసార్ట్‌లను పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి వాటిలో విధులు నిర్వహించే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి, జిల్లాలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా పరిధిలోని హోటల్లు,లాడ్జిలు,రిసార్ట్‌లను పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాత నేరస్తులు, నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తుల గురించి తనిఖీ చేయడం జరిగిందన్నారు. హోటల్లలో లాడ్జీలు, రిసార్ట్‌లలో ఉండడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసి,వివరాలు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు, యజమానులకు సూచించడం జరిగిందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడానికి అవకాశం ఉన్నవారికి ఆశ్రయం కల్పించరాదని హెచ్చరించారు. లాడ్జి హోటల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకుంటే వాటి యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. పాత నేరస్తులు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడే అవకాశం ఉన్న వారు, అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని, లేదా డయల్ 100,112లకు కాల్ చేసి సమాచారం అందజేయాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ నెల 8వ తేదీ నుండి నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమంపై శిక్షణా తరగతులు 10వ తేదీతో ముగిశాయి.ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ,డా. బీ.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపిడిఓ శోభారాణి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణంలో పారిశుధ్యంపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలన్నారు.జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయిని అమర్చి సురక్షిత త్రాగు నీరు అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మురుగు నీటి కాలువలను శుభ్రపరుస్తూ నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు.శుభ్ర పరిచే వీలు లేని నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేసి,బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు.దోమల వ్యాప్తిని అరికట్టడానికి ఫాగింగ్ చేయాలన్నారు. మంచి నీటి ట్యాంకులలో ఉన్న నీటిని ఎప్పటికప్పుడు పరీక్షించి వివరాలు నమోదు చేయాలన్నారు.వీధి దీపాలు సక్రమంగా వెలిగేటట్లు చూడాలన్నారు. శిక్షణలో భాగంగా మండలం లోని దేవాంగపురి గ్రామ పంచాయతీలో ఈఓ. పీఆర్ అండ్ ఆర్‌డీ బండారు మురళీ బాపూజీ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరించే విధానాన్ని ఆచరణాత్మకంగా వివరించారు. రికార్డులు నిర్వహించడంపై శిక్షణను అందించారు. మండల పరిపాలనాధికారి పి శ్రీనివాసరావు, అంజనీకుమార్, మండలంలోని గ్రామ పంచాయితీ సెక్రటరీలు, ఇంజినీరింగ్ సహాయకులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దలను గౌరవించడం సంప్రదాయం

విశాలాంధ్ర - చీరాల : ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులను గౌరవించడం మన సంప్రదాయమని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. కారంచేడు గ్రామ పంచాయతీలోని జాగర్లమూడి కుప్పు స్వామి చౌదరి విగ్రహావిష్కరణకు విచ్చేసిన మాజీ భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును ఎమ్మెల్యే మాలకొండయ్య ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు మారుమూల ప్రాంతం నుండి ప్రజాసేవలో అంచెలంచెలుగా ఎదుగుతూ భారత ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎదిగారన్నారు. కారంచేడులో విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేస్తు రైలులో సాధారణ వ్యక్తిగా ప్రయాణం చేసి మన చీరాలకు వచ్చారన్నారు. చీరాలకు వచ్చిన వెంకయ్య నాయుడుని గౌరవించడం మంచి పరిణామమని ఉన్నత విలువలు కలిగిన రాజకీయాలకు వెంకయ్య నాయుడు కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌ధారణ తప్పనిసరి

విశాలాంధ్ర - రేపల్లె : హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ తుషార్ ఆదేశాల మేరకు రేపల్లె పోలీసు,ఎస్సై హరిబాబు ఆధ్వర్యంలో శనివారం రేపల్లె నెహ్రూ విగ్రహం సెంటర్ నుండి పురవీధులలో హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని, వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. మారిన నూతన చట్టాలుగా అనుగుణంగా వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకుని, వాహనంలో ఉంచుకొని ప్రయాణం చేయాలని, అలా లేనియెడల జరిమానా విధించడమే కాకుండా శిక్షార్హంగా నేరంగా పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం అంటూ హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యస్థానాలు చేరండి మీ జీవితం మీ చేతుల్లోనే ఉందంటూ నినాదాలు ఇస్తూ పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మస్తాన్ రావు, స్టేషన్ సిబ్బంది, మహిళా కానిస్టేబుల్స్, ర్యాలీలో ద్విచక్ర వాహనాలపై పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - చీరాల : పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఎన్.జి.ఎస్ ఫౌండేషన్ డైరెక్టర్ వక్కల గడ్డ మల్లికార్జునరావు అన్నారు. శనివారం చీరాల చర్చి కాంపౌండ్ వెనుక వైపు ఎన్జిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జనరల్ ఓపీలు షుగర్,కీళ్ల నొప్పులు, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ పి. బాబ్జీ,ఎంవి రమణారావులు పాల్గొని వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో యారం మమత,సుమన్ తదితరులు పాల్గొన్నారు.